# ఎవరిది మోసం?

## వి. మోహన్ కుమార్

"ఆ అబ్బాయి క్రాఫ్ చూడు, ఎంత బాగుందో", హోటల్ సరోవర్‌లో కాఫీ తాగుతూ అంది సుమ, ఆ అబ్బాయి ఎవరో కళ్లతోనే సూచిస్తూ.

"ఎవరే?" అంది, ఎదుటి సీట్లో కూర్చున్న రమ.

"అదిగో, పక్కవరసలో ఇక్కణ్ణుంచి మూడో టేబిల్ దగ్గర కూర్చున్నాడు."

"ఎక్కడే?" అంటూ పక్కకు తిరిగి, తల వెనక్కి తిప్పి "ఓహో! అతనా" అంది గట్టిగా, చెయ్యెత్తి అతన్ని చూపిస్తూ.

కాఫీ తాగుతున్న అతను ఉలిక్కిపడి వీళ్ల వైపు చూసాడు. పసిమి ఛాయతో, మంచి ఒడ్డూ పొడుగుతో, మగసిరి పుట్టిపడుతున్న అతను సినిమాలో హీరోలా వున్నాడు. ఉంగరాల జుట్టు అతనికి వింత అందాన్ని తెచ్చిపెడ్తోంది.

"ఛీ. ఛీ నీ కసలు సిగ్గులేదు. మరీ అలా చెయ్యెత్తి చూపిస్తే చూసేవాళ్లేమను కుంటారు? చూడు, అతను మనవైపు ఎలా చూశాడో? అతనేమను కుంటాడు" నొచ్చుకుంటూ అంది సుమ, కొంచెం కోపాన్ని మేళవిస్తూ.

"అనుకుంటే అనుకోనీ ఎవరిక్కావాలి. దారినపోయే వాళ్ల గురించి మనం ఎన్నో కామెంట్లు చేస్తాం. వాళ్లందరి గురించి పట్టించుకుంటే అయినట్టే" అంది రమ నిర్లక్ష్యంగా.

"అదికాదే, ఇలా హోటల్లో చెయ్యెత్తి చూపిస్తే ఎంత అసహ్యంగా వుంటుంది. అతను చూడబోతే మంచి వాడిలా వున్నాడు. మనని చూసి ఏమనుకుంటాడు చెప్పు"

"ఓహో అయిందీ. శుభం. చూడు, అసలు వయసులో వున్న నీలాంటి ఆడపిల్లల్ని ఇలా బయట తిరగనివ్వడం పొరపాటు. ఎప్పుడు తమ మనసు ఎక్కడ పారేసుకుంటారో చెప్పలేం. ఆ అబ్బాయిని చూడగానే క్రాఫ్ బాగుందన్నావు. ఇప్పుడేమో, మంచివాడిలా కనిపిస్తున్నా డంటున్నావు. కొంపతీసి అతన్ని ప్రేమిస్తున్నావా?" గట్టిగా వెటకారంగా అంది రమ.

"కాస్త నెమ్మదిగా మాటాడు. అసలు నీతో చెప్పడం నాదే పొరపాటు. ఇక ఎప్పుడూ చెప్పను ఈ సారికి క్షమించి వదలెయి."

"చూడమ్మాయి, నే నూహించింది నిజమైనట్టుగా వుందే. ప్రేమిస్తే చెప్పమ్మడూ, నేనిప్పుడేవెళ్లి 'మహానుభావా! నా చెలి మిమ్మల్ని ప్రేమించింది, మిమ్మల్ని తన సొత్తనుకుంది అలాంటి మిమ్మల్ని నేను చెయ్యెత్తి చూపించాను, మన్నించరూ,' అని వేడుకుంటాను, సరేనా?" అంది రమ నవ్వుతూ.

సుమకు కొంచెం కోపం వచ్చింది. ఏమీ మాట్లాడకుండా మౌనంగా కాఫీ తాగ సాగింది.

అతను తిరిగి వీళ్లవైపు చూసాడు. ఎదురుగా కనిపిస్తున్న సుమ అతన్ని ఎంతో ఆకర్షించింది. పసుపురంగు చీర, అదే రంగు జాకెట్ వాటితో పోటీపడే శరీర ఛాయతో అప్సరసలా కనిపించిందతనికి. పెద్ద కొప్పు, సిగలో చామంతులూ ఆమెకు కొత్త అందాన్ని ప్రసాదించాయి. పొడుగాటి జుట్టున్న ఆడవాళ్లంటే అతనికి ఎంతో ఇష్టం. ఆ పక్కనే కూర్చున్న రమ ఎరుపురంగు చీర, అదే రంగు జాకెట్‌తో కాంతు లీనుతోంది. రెండు జడలు వేసుకుని కనకాంబరాల్ని దండగా కట్టి పెట్టుకుంది. రెండు జడల కన్నా సిగే అందంగా కనిపించింది. సినిమాల్లో హీరోయిన్లా వుంది అనుకున్నాడు.

బిల్లు చెల్లించి ఆఖరిసారి అతన్ని, అతని అందమైన క్రాఫ్‌ని చూద్దామని తలెత్తిన సుమ, తదేకంగా తన వైపు చూస్తున్న అతన్నిచూసి, సిగ్గుపడి లేచి వెళ్లిపోదామనుకున్న ప్రయత్నాన్ని మానుకుంది.

"ఉ. ఇంక లేచేదిలేదా. అబ్బాయిల్ని మరీ అంత తదేకంగా చూడకూడదే. చాలా చెడ్డ అలవాటు" అంది రమ.

"దీని తస్సాదియ్యా. ఆవలిస్తే పేగులు లెక్కపెట్టేటట్టుగా వుందిది. ఇంకెప్పుడూ దీంతో బయటకు రాకూడదు" అనుకుంది సుమ... "నడు పోదాం" అంటూ లేచింది.

"ఏదీ మీ హీరోని ఆఖరిసారిగా చూద్దాం" అంటూ అతనివైపు పరీక్షగా చూసి, "ఏదో సరదాకన్నాను కానీ బాగానే వున్నాడేవ్. చూడబోతే మంచి ఉద్యోగస్తుడిలా వున్నాడు. ఒకపని చేస్తేనేమిటి. ఒక మంచి ముహూర్తం చూసి అతగాణ్ణి ప్రేమించెయ్. ఆ తర్వాత ప్రేమ లేఖలు, శుభలేఖలు, ఇలా డెవలెప్ చేద్దాం. నీకేమన్నా కావాలంటే నేను హెల్ప్ చేస్తాను" అంది రమ నవ్వుతూ.

"అతను అందంగా వున్నాడని నేనన్నానా? అతని క్రాఫ్ బాగుందీ అన్నాను. దానికింత వెక్కిరింపులు వెటకారాలు ఎందుకు."

"వెటకారాలు, వెక్కిరింపులు దేనికీ. వున్న మాటన్నాను. కావాలంటే ఎవర్నైనా అడుగు. మీ జంట ఎంతో బాగుంటుంది. మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటూ ఫొటోలు పబ్లిష్ చెయ్యొచ్చు. నా సలహా నేనిచ్చాను. మీ ఇష్టం. నాకంటే మా బావతో పెళ్ళి నిశ్చయం అయిపోయిందిగాని లేకపోతే అసలు నేనే ప్రేమించేసి వుండేదాన్ని."

"సంతోషించాం వూరుకో."

మందగమనంతో బయటకు నడచిపోతున్న వారిద్దర్నీ చూసిన మూర్తి దీర్ఘంగా నిట్టూర్చాడు. ఆ పసుపు రంగు చీర కట్టుకున్న అమ్మాయి ఎంతో అందంగా కనిపించింది మూర్తికి. ముఖ్యంగా ఆమె హెయిర్ స్టైల్. తన కేసి చూసి వారిద్దరూ ఏదో మాట్లాడుకుంటున్నారు. హేళనచేస్తున్నారా? మెచ్చుకుంటున్నారా? ఎందుకు హేళన చేస్తారు. మెచ్చుకునే వుంటారు. వెళ్ళిపోయేటప్పుడు ఆ పసుపురంగు చీర కట్టుకున్నఅమ్మాయిసిగ్గుతో

అలవోకగా చూసిన చూపు ఇంకా అతని మనసులో చెరగని ముద్ర వేసుకుంది. ఆ అమ్మాయిని, ఆ హెయిర్ స్టైల్‌ని మనసులోనే మననం చేసుకుంటూ, బరువుగా కుర్చీలోంచి లేచి వెళ్ళిపోయాడు.

*           *           *

"వాళ్ళు వచ్చే వేళయింది అంతా తయారుగా వుందా ?" గదిలో అలంకరణతో కుస్తీ పడుతున్న తల్లీ కూతుళ్ళని బయట నుంచే అడిగాడు వెంకట్రామయ్య.

"ఆ అంతా రెడీ" అంటూ బయటకు వచ్చింది కమల. ఆవిడ వెంట బయట అడుగు పెట్టింది సుమ.

"సుమా వాళ్ళొస్తున్నారని నువ్వేం ఖంగారు పడకు. నేను వాళ్ళకు మన గురించి అంతా చెప్పాననుకో. అయినా వాళ్ళేమన్నా అడిగితే భయపడకు. నీకు తోచినట్టు చెప్పెయి. ఆడపెళ్ళివాళ్ళమైనంత మాత్రాన మనకేంటి భయం. మనకూ స్టేటస్ ఉంది" కూతురితో చెప్పాడు వెంకట్రామయ్య పరీక్షకు వెడుతున్న విద్యార్థినికి ధైర్యం చెప్పినట్టు.

తండ్రి అమాయకత్వానికి నవ్వొచ్చింది సుమకు. అయినా చిరునవ్వు నవ్వుతూ 'అలాగే' అన్నట్టు తల వూపింది.

"అదంత అమాయకురాలేం కాదులెండి. మీరేం చెప్పనక్కరలేదు" అంది కమల.

"అదిగో ఆ వెధవ అహంకారం పనికి రాదన్నాను. పెద్దవాడు, అనుభవజ్ఞుడు ఎందుకు చెప్తున్నాడో ఆలోచించలేని అవివేకివి నువ్వు నా కూతురుకి నేను చెప్తున్నాను. నీక్కాదు నువ్వు నోరు మూసుకో" అన్నాడాయన, ఆవిడవైపు కోపంగా చూస్తూ. తన్నలా ప్రతిదానికి ఆవిడ చిన్న బుచ్చడం ఆయనకి నచ్చదు. భర్త ఛాదస్తం ఆవిడకు గిట్టదు.

"చూడమ్మాయి. నేనుంటాను. అంతా సర్దుతాను ఐనా నువ్వు ధైర్యంగా ఉండాలి"

"ఫర్వాలేదులే నాన్నా ఇదేమన్నా ప్రాణాంతకమైందా? మీరేం వర్రీ కాకండి" అంది సుమ.

"నీమీద నాకు ధైర్యం వుందనుకో. అయినా ఊరికే చెప్తున్నాను. చాలా మంచి సంబంధం, అయినా ఫర్వాలేదు. ఖంగారు పడాల్సిన పని లేదు. నేనుంటానుగా అన్నీ సర్దేస్తాను"

"మీరు కాస్త ఖంగారు తగ్గించుకుని ఊరుకోడం మంచిది. మీరు కల్పించుకుంటే వ్యవహారం చెడుతుంది" అంది కమల.

"నిన్ను నోరు మూసుకోమన్నానా. ఈ రోజు నేను చెప్పినట్టు చెయ్యి ఎంతో కష్టపడి తెచ్చాను సంబంధాన్ని. తొందరపడి తగలెయ్యకు"

"అలా తగలేసేది మీరే". ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

"అదిగో అదే. ..." అంటూ ఆవిడకి కోపంగా సమాధానం చెప్పబోయిన ఆయన నోటికి మూతపడింది.

"అదిగో వచ్చినట్టున్నారు" పరుగున వెళ్ళి తలుపులు తీశాడాయన "రండి మీకు నూరేళ్ళ ఆయువు ఇప్పుడే మీరు వచ్చే టైం అయిందని మా ఆవిడతో చెప్తున్నాను. కూర్చోండి" అంటూ సాదరంగా ఆహ్వానించి ఆసీనుల్ని చేశాడు.

'మంచినీళ్ళు తెప్పిస్తానుండండి" అని, "కమలా" అంటూ పిల్చాడు.

ఆవిడ గదిలోకి వచ్చి, అక్కడున్నవాళ్ళకి చేతులు జోడించి నమస్కరించింది. వారు ప్రతి నమస్కారం చేశారు.

ఆవిడ లోపలికి వెళ్ళింది వెంకట్రామయ్య వడిగా లోనికి నడిచాడు. "వాళ్ళకేం కావాలో కనుక్కుని మర్యాద చెయ్యి" అన్నాడు భార్యతో.

"ఆ సంగతి నాకు తెలియదా? అదిగో ఆ వెధవ ఖంగారే వద్దంటాను. అలా ఖంగారుపడే ఇదివరకు అన్నీ తగలేశారు మీరు గదిలో కూర్చుని మాటాడుతూ ఉండండి. అన్ని ఏర్పాట్లు నేను చేస్తాను" అంది కమల గదివైపు వెళబోతున్న భర్తను "ఏమండీ!" అంటూ పిల్చి, "అబ్బాయి బాగున్నాడు కదండీ — భగవంతుని దయవల్ల ఈ సంబంధం నిశ్చయం అయితే బాగుండును" అంది.

"సెలక్షన్ ఎవరిదనుకున్నావు, నాది. నేనేదో ఖంగారు మనిషినని, నువ్వేదో పెద్ద నిదానస్తురాలవని అనుకుంటావు కదూ! ముందు ముందు తెలుస్తాయే నా తెలివితేటలు, అయినా అహంభావివి నీకేం తెలుస్తుంది నా సమర్థత. లోకం అంతా నన్ను గుర్తించింది



రువ్వు తప్పు" అన్నాడాయన ధుమ ధుమ లాడుతూ.

"ఈ చిందులు ఇప్పుడు తొక్కకండి. వాళ్లని ప్రశాంతంగా గడప దాటనివ్వండి. ఎలాగూ ఈ భాగోతం మనకెప్పుడూ ఉన్నదేగా."

"సరె. నేనక్కడ కూర్చొని మాట్లాడుతూ వుంటాను. పనులు చక చక అయిపోవాలి" అంటూ గదిలోకి వెళ్లి, అక్కడ కూర్చొని కబుర్లలోకి దిగాడు.

ఆవిడ చల్లని మంచినీళ్లు అందరికీ అందజేసింది.

మగవాళ్ళిద్దరూ కబుర్లలోకిదిగిపోయారు.

దేశ ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు, నేటి విద్యావిధానం, యువతీ యువకులు, నగరంలో ప్రదర్శనశాల, సినిమాలు, ఆస్పత్రులు, అక్కడ అన్యాయాలు, ఊర్లో పేరుమోసిన డాక్టర్లు, విహారయాత్రలు చూడదగ్గ ప్రదేశాలు, ఎన్నికలు, స్త్రీల సమస్యలు, స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగాలు ఇలా అనేక విషయాలు, ఆ సంభాషణలో దొర్లాయి. వెంకట్రామయ్య ఉత్సాహంతో చెప్పుకు పోతున్నాడు. ఓపిగ్గా వింటున్నాడు వచ్చినాయన. ఆ ధోరణిని గమనించిన కమల, ఇక వూరుకుంటే వెంకట్రామయ్య అసలు సంగతి మరిచిపోయి, ఇంకో రెండు గంటలు అలాగే కబుర్లు చెప్పి, వాళ్లను పంపేస్తాడేమో అని భయపడి మెల్లగా ఆయన చెయ్యి గోకింది. ఆవిడలా చేసిందంటే కర్తవ్యాన్ని గుర్తుచేస్తున్నట్టు లెక్క.

ఆ దెబ్బకి వెంకట్రామయ్య తేరుకొని, "అమ్మాయిని తీసుకొస్తాము వుండండి, కమలా అమ్మాయిని తీసుకురా" అన్నాడు.

కమల లోనికి వెళ్ళింది. ఆవిడ వెం... ఆయనా లోనికి నడిచాడు.

ఒక నిమిషం తర్వాత కర్టెన్ తీసుకుంటూ ఒక అప్సరసలాంటి లావణ్యవతి, అడుగులో అడుగేసుకుంటూ మందగమనంతో ఆ గదిలోకి ప్రవేశించింది.

పెళ్లి చూపులకొచ్చిన అతను, ఆమెను చూశాడు. అదే పసుపురంగు చీర! అదే రంగు జాకెట్! వాటితో పోటీపడే శరీర ఛాయ! అదే హెయిర్ స్టైల్! అవే చామంతులు! అతనికి మతిపోయింది. అనందంతో ఉక్కిరిబిక్కిరైపోయాడు.

"ఏ దివిలో విరిసిన పారిజాతమో!
ఏ కవిలో విరిసిన ప్రేమగీతమో!" అని పాడుకోబోయి అందరూ ఎదురుగా వుండడంతో ఆగిపోయాడు.

ఆమెను ఎదురుగా కుర్చీలో కూర్చోబెట్టారు. అమె తల వంచుకు కూర్చుంది.

అతనికి ఆత్రం ఎక్కువైపోయింది. ఆమె తనని చూసిందా? చూస్తే ఆ అమ్మాయి 'ఇంప్రెషన్' ఏమిటి? ఇది తెలుసుకోవాలన్న కోరిక ఎక్కువైపోయింది.

అతను తనవంక చూడటం లేదని నిర్ధారణ చేసుకున్నాక, ఆమె తల ఎత్తి అలవోకగా అతని వైపు చూసింది.

అతను!!!

అదే ఆరడుగుల పొడవు! ఆ పొడుక్కు తగ్గ లావు. అందం తొణకిసలాడే ఆకర్షణీయమైన విగ్రహం. ఉంగరాల జుట్టు!

అతనా!!!

ఈసారి ఆశ్చర్యపోవడం ఆమెవంతయింది.

ఆమె ఆనందంతో పులకించిపోయింది.

నిండు పున్నమినాడు, పండు వెన్నెల్లో జాబిల్లి వెండి కిరణాల్ని నేలమీదకి దారాల్లా జారుస్తున్నప్పుడు, డాబామీద ఒళ్లో పడుకున్న అతని జుట్టుతో ఆడుకుంటూ, ఆ వుంగరాల జుట్టులో వేళ్లు పెట్టి తిప్పుతూ తాము కబుర్లు చెప్పుకుంటున్న దృశ్యం, ఎదుట పడగానే ఆమె సిగ్గులమొగ్గైంది.

ఓరగా అతనివైపు చూసింది.

అతను కిటికీలోంచి బయటకు చూస్తూ ఆలోచిస్తున్నాడు.

అతను ఏం ఆలోచిస్తున్నాడు? ఏంఅడగాలి అని ఆలోచిస్తున్నాడా? లేక ఆ రోజు సాయంత్రం హోటల్లో రమ అతని కేసి చెయ్యెత్తి చూపించి, గట్టిగా అతని గురించి మాట్లాడ్డం, గుర్తు చేసుకుని తప్పుగా అంచనా వేస్తున్నాడా?

ఆ ఆలోచన రాగానే ఆమె భయపడిపోయింది. 'ఛ. అక్కడికి ఆ రోజు దాంతో అలా వాగద్దే అని చెప్పింది. అది విందా? లేదు. పైగా దారినపోయే దానయ్య గురించి ఎన్నో అనుకుంటాం అంది. ఇప్పుడితను దారినపోయే దానయ్యా? దాన్నాధారంగా చేసుకుని అతనేమన్నా చెడ్డగా అనుకుంటే? స్నేహితురాలట, స్నేహితురాలు. ఎంతపని చేసింది' అనుకుందామె. ఆమెకు సన్నగా చెమటలు పోయసాగాయి. తనమీద అతని కెలాంటి 'ఇంప్రెషన్' వుందో! అదేంటి అలా బెల్లంకొట్టిన రాయిలా వుంటాడు. ఎంతకీ మాట్లాడ్డేం? అతను

---

## వార

19-9-1975 శుక్రవారం మొదలు
25-9-1975 గురువారం వరకు

**మేషం :—** వ్యతిరేకమైన వార్తలను వింటారు. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం అఖరులో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తి వ్యాపారాలులాభిస్తాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. వినోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

**మిధునం:—** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు.

**కర్కాటకం:—** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**సింహం :—** మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**కన్య :—** భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆందోళన కలుగుతుంది.

## మోసం ?

మూగవాడా ? ఆ ఆలోచన రాగానే ఆమె ప్రాణం విలవిల లాడిపోయింది.

"ఆ. ఇందాక ఏం చెప్తున్నాను ? ప్రమోషన్ గురించి కదూ!" అంటూ నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వచ్చాడు వెంకట్రామయ్య. "ఈ స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగాలింతే. ఎన్నాళ్ళయినా ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసినచోటే అన్నట్టుగా, ఎన్నాళ్లయినా సీటు సైతం మారేది లేదు. నా కెంత అన్యాయం జరిగిందనుకున్నారు......" చర్చ మళ్లీ ఉద్యోగాలమీదకి మళ్లింది. తను అన్ని టెస్ట్లు పాసయినా, ప్రమోషన్లు అన్నీ తన జూనియర్లకి ఎలా ఇచ్చేశారో! ప్రభుత్వంలో కుల తత్వం, మత తత్వం, ప్రాంతీయాభిమానాలు డబ్బు, పలుకుబడి ఎలా పనిచేస్తున్నాయో ఆయన సోదాహరణంగా చెప్పకుంటూ పోసాగాడు. భర్త ధోరణి కమలకు చికాకుని కలిగించింది.

'సమయం సందర్భం లేకుండా ఏమిటీ అతివాగుడు. అసలు వాళ్లు వచ్చిందెందుకు. ఈయన వాళ్లకి చెప్తున్నదేమిటి ? ఈయన ప్రమోషన్ సంగతి ఎవడిక్కావాలి ? బోడి ప్రమోషన్ వస్తుంది, వస్తుందనడమే కాని అదివచ్చే జాడేలేదు. అమ్మాయి పెళ్లి చూపుల కోసం వాళ్లొస్తే, ఈయన తన ప్రమోషన్ గురించి వాళ్లను బోరెయ్యడమేమిటి ? పైగా పక్కన ఆడవాళ్లు ఇవేం అర్థంకాక విల విల లాడుతున్నారన్న సత్యం, ఆయన కెప్పుడర్థమౌతుంది" అనుకుంది కమల చికాగ్గా. వాళ్లు లేకపోతే బైటకు అనేసేదే ఇప్పుడలా అంటే తల్లిలాగే కూతురు కూడా భర్తను లెక్కచెయ్యదేమో అని వాళ్లెక్కడ అనుకుంటారో అని భయపడింది. భర్తను ఊరుకోమన్నట్టు సైగ చేసింది వాళ్లు చూడకుండా. ఆయన వెంటనే వాగ్ధాటిని కట్టేశాడు.

"ఈమేనండీ మా అమ్మాయి" అంది కమల పెళ్లిచూపుల తతంగానికి నాంది పలుకుతూ.

"నీ పేరేమిటమ్మా" అడిగాడు పెళ్లి కొడుకు తండ్రి.

"సుమ" రపీమని సమాధానం చెప్పాడు వెంకట్రామయ్య. "అసలు సుమిత్ర అని పెట్టాం. కాని దాన్ని సుమ అని మార్చుకుంది" అంటూ సర్దుకుంటూ కూర్చున్నాడు.

"నీ వయస్సెంతమ్మా" అని అడిగింది పెళ్లికొడుకు తల్లి.

"అబ్బే ఎంతో ఎక్కడండీ. మొన్ననే పందొమ్మిది వెళ్లి ఇరవై ప్రవేశించింది" అందుకున్నాడు వెంకట్రామయ్య. దాని డేట్ ఆఫ్ బర్త్ ఫిబ్రవరి పద్నాలుగు పందొమ్మిది వందల యాభై ఆరు అనుకుంటా. ఏమే అంతేనా" అంటూ భార్యవైపు తిరిగి అడిగాడు. ఆయన ప్రవర్తన చూస్తే ఆవిడకి అరికాలిమంట నెత్తికెక్కుతోంది. ఆమె ఏం మాట్లాడక పోవడంతో "ఆగండి అమ్మాయి ట్వెల్త్ క్లాస్ రిజిస్టర్ పట్టుకొస్తాను" అంటూ కుర్చీలోంచి లేచాడు.

"అబ్బెబ్బె అక్కర్లేదండీ. ఊరికే అడిగాము" అంటూ లోపలికి వెళ్లబోతున్న ఆయన్ని వారించి కుర్చీలో కూర్చోపెట్టాడు వచ్చినాయన.

తండ్రి పడుతున్న ఖంగారుకి నవ్వొచ్చింది సుమకి.

ఆ వచ్చినాయన ఒక నిమిషం ఆగి కుర్చీలో సర్దుకుంటూ "ఏం చదువుకున్నావమ్మా" అని సౌమ్యంగా అడిగాడు.

"బి. యస్ సి. ఫస్ట్క్లాస్లో పాసయిందండి. నేను అమ్మాయిని బయలాజికల్ సైన్స్ తీసుకుని మెడిసన్ చదవమని చెప్పాను. కాని దానికి లెక్కలంటే ఇంట్రస్ట్. మేథమెటిక్స్తో డిగ్రీ పాసయ్యే ఆడపిల్లలు నూటికి కోటికి ఒకరు" అంటున్న ఆయన వంక చికాగ్గా చూసాడు పెళ్లికొడుకు. ఆమె కిన్నెర గొంతు విని ఆనందిద్దామంటే ప్రతి దానికి ఈయనేమిటి. పానకంలో పుడకలా ?

అతని భావాన్ని అర్థం చేసుకుంది కమల.

"వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పనివ్వకుండా నాన్నేమిట మధ్యలో. ఏం మాట్లాడకపోతే, ముంగిలా కూర్చుంది. చదువుకున్నదన్న గర్వం అనుకుంటారేమో వచ్చినవాళ్లు" అని మనసులోనే భయపడింది సుమ.

"అన్నట్టు ఈ విషయం చెప్పడం మర్చిపోయాను. అమ్మాయికి కాలేజీలో మెరిటోరియస్ గర్ల్ అని ప్రైజ్ కూడా ఇచ్చారు. సర్టిఫికెట్కూడా వుంది" వాళ్ల మనోగత భావాల్ని పట్టించుకోకుండా తన ధోరణిలో అన్నాడు వెంకట్రామయ్య.

ఒక నిమిషం నిశ్శబ్దం రాజ్యం చేసింది.

"అబ్బాయి ! ఏమన్నా అడుగుతావా ?" అని కొడుకును అడిగాడాయన.

## ఫలం

తుల :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పాటివారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

వృశ్చికం — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు —సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మకరం :— వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషిచేయవలసి వస్తుంది. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. వేడకాల్లో పాల్గొంటారు.

కుంభం:— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీనం :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. పాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. రావలసిన డబ్బు అందగలదు. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కలుసుకొంటారు.

— మహేష్

"మీకు లలిత కళలలో ప్రవేశం ఉందా?" అడిగాడా అబ్బాయి.

"అమ్మయ్య అతనికి మాటలొచ్చు" అనుకున్న సుమ బోల్డు సంతోషపడిపోయింది. నోరు తెరచి సమాధానం చెప్పబోయింది.

"లేకేమండీ. అమ్మాయి బ్రహ్మాండంగా పాడుతుంది. యువవాణిలో ఎన్నో ప్రోగ్రాంలిచ్చింది కూడా. రవి ఆర్ట్సు వాళ్లు పెట్టిన పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ కూడా వచ్చింది మా అమ్మాయి ప్రైజ్‌లు, సర్టిఫికెట్లు చూపిస్తానుండండి" అంటూ కుర్చీలోంచి లేచాడు వెంకట్రామయ్య.

"అబ్బే అక్కర్లేదండీ" అని వాళ్లంటున్నా వినిపించుకోకుండా, "మా సంతృప్తి కోసం చూద్దురుగాని" అంటూ ఉత్సాహంగా లోపలికి వెళ్లిపోయాడాయన.

పెళ్ళికొడుకు తల్లి భృకుటి ముడివడింది "ఏమిటీయన ధోరణి. ఆ పిల్లను మాట్లాడనీయకుండా, ఈయనేమిటి? అసలా అమ్మాయికి మాటలొచ్చా? కొంపతీసి మూగ పిల్లను ఎదుట కూర్చోపెట్టి నాటకమాడుతున్నారా? లేక మాలాంటి వాళ్లతో మాట్లాడ్డం ఆమెకి నామోషీనా?" అని అనుమానపడిందావిడ.

ఆ అమ్మాయి కంఠస్వరం ఎలా వుందో వినాలనుకున్న పెళ్లికొడుకు నిరాశ చెంది పోయాడు

పెళ్లికొడుకు తండ్రి గడ్డం కిందచెయ్యి న్చుకు భావాలకుఅతీతంగాఎటోచూస్తున్నాడు.

వాళ్లందర్నీ చూసిన కమలమ్మ నెమ్మదిగా లేచి లోపలికి వెళ్లింది.

బీరువాలోని వస్తువుల్ని చిందరవందరగా పారేస్తున్నాడు వెంకట్రామయ్య.




ఇది కొత్త మోడల్ చొక్కా! దీనికి పొంటు వేసుకోనే పనుండదు!!

## ఎవరిది మోసం?

"ఏమిటండీ ఏమైంది?" అడిగిందావిడ.

"నీ బొంద ఏం కావాలి. అమ్మాయి సర్టిఫికెట్లేవి? నీ దిక్కుమాలిన సర్దడం కాదుగాని ఈ ఇంట్లో ఏమీ కనిపించిచావదు." విసుక్కుంటూ అన్నాడాయన.

"ఎవరడిగారండి సర్టిఫికెట్లు"

"ఎవరడగాలి? సరదాగా చూపిద్దామని"

"చూడండి ఒక్క ప్రశ్న అడుగుతాను. సమాధానం చెప్తారా? పెళ్ళిచూపు లెవరికి? మీకా? దానికా?"

"ఏమిటా చచ్చుప్రశ్న. నన్ను మరీ అంత చేతగాని చవటగా భావిస్తున్నావు నువ్వు"

"లేకపోతే ఏమిటండి. వాళ్ళు అడిగే ప్రశ్నలకు మీరెందుకు సమాధానం చెప్పడం? అది చెప్పలేదా."

"అదికాదే ఏదో చిన్నపిల్ల కదా! మొహమాట పడుతుందేమో అని"

"అది మీకన్నా ఎక్కువ చదువుకుంది తెల్సా. అమ్మాయిగురించి మీరు వాళ్ళకు ముందే చెప్పారుగా. అయినా వాళ్ళు అడుగుతున్నారంటే కారణం, అమ్మాయి ఎలా సమాధానం చెప్తుందో చూడాలనేగా. వాళ్లకా అవకాశం ఇవ్వకుండా దాని వంతుకూడా మీరే సమాధానం చెప్పేస్తే వాళ్లేమనుకుంటారు. అమ్మాయి మూగదేమో, మాటలు రావేమో అది కప్పిపుచ్చటానికి మనం ఇట్లా మాట్లాడుతున్నాం అనుకోరూ"

"అబ్బే నేనంత దూరం ఆలోచించలేదే"

"సరే. మీరు మాట్లాడకుండా కూర్చోండి" అందావిడ ఇద్దరూ గదిలోకి వచ్చేసరికల్లా, పెళ్లివాళ్ళతో మాట్లాడుతున్న కూతుర్ని చూసి ఆశ్చర్యపోయాడు వెంకట్రామయ్య.

"మా నాన్న అలా అంటారుగాని, నేనంత పెద్ద గాయకురాల్ని కానులెండి. అయినా చిన్నతనంనుంచీ నాకు సంగీతమంటె ఇష్టం అందుకే కొద్దిగా ప్రాక్టీసు చేశాను" అంది సుమ వినయం ఉట్టిపడేట్టుగా.

ఆ స్వరం ఆనందభైరవి పలుకుతున్న వీణానాదంలా వుంది పెళ్ళికొడుక్కి.

"బాగా పాడేవాళ్లకు ఇలా చెప్పుకోడంఅలవాటనుకుంటాను" అన్నాడతను నవ్వుతూ.

"బహుశః అది మీ అనుభవమేమో" చిరునవ్వుతో అంది సుమ.

"అబ్బ. ఇది ఇంత చక్కగా మాట్లాడ్డం ఎప్పుడు నేర్చుకుందబ్బా" అనుకుంటూ ఆశ్చర్యంతో నోరు తెరుచుకుని వుండి పోయాడు వెంకట్రామయ్య.

గాలి రివ్వున వీచింది. అతని ఉంగరాల జుట్టు ఎగిరిపడి అతని నుదుటిమీద అల్లరిగా నర్తించసాగింది. దాన్ని చూసిన సుమ "ఎంత బాగుంది ఇతని క్రాఫ్" అనుకుంది.

అదే సమయంలో ఆమె వేపు చూశాడతను. అందమైన ముఖం అందాన్ని ఇనుమడింపచేస్తున్న హెయిర్ స్టైల్. "అబ్బ సినిమాల్లో హీరోయిన్లా ఉంది" అనుకున్నాడతను.

ఆ తర్వాత వాళ్ళు కొన్ని ప్రశ్నలడిగారు. ఆమె చక్కగా సమాధానం చెప్పింది

"ఇక సెలవు. మేం కొద్ది రోజుల్లో తెలియజేస్తాం" అంటూ లేచారు వాళ్ళు.

"నాకు మాత్రం అమ్మాయి నచ్చింది. ఆ అమ్మాయికి కూడా నేను నచ్చితే ఖాయం చేసెయ్యండి" అంటూ తన 'స్పాట్‌డెసిషన్'ని ప్రకటిస్తూ ఆ అబ్బాయి బయటకునడిచాడు.

ఈ సారి ఆశ్చర్య పోవడం అందరి వంతూ అయింది.

* * *

"ఆయన జుట్టు ఎంత అందంగా ఉంది! ఒకవేళ దీన్ని చూస్తే ఏమన్నా అనుకుంటారేమో" అనుకుంది సుమ, ఎకతోకలా వున్న తన చిన్న జడను డ్రస్సింగ్ టేబిల్ దగ్గర అద్దంలో చూసుకుంటూ. ప్రక్కనే వున్న విగ్ ఆమెను వెక్కిరించింది "నేను మోసం చేసాననుకుంటారేమో! అయినా దాందేముంది, అందం కేవలం కురుల్లోనే వుందా. ఆ ఒక్క లోపం తప్ప, నేను అందాల బరిణను కానూ?" అనుకుంది సుమ భయంగా.

* * *

అదే సమయంలో,

"ఆ అమ్మాయి హెయిర్ స్టైల్ ఎంత అందంగా ఉంది! ఒకవేళ దీన్ని చూస్తే ఏమన్నా అనుకుంటుందేమో" అనుకున్నాడు మూర్తి, పాతికేళ్ళకే జుట్టు రాలిపోయి బట్టతలగా మారిన తలను అద్దంలో చూసుకుంటూ. పక్కనే వున్న విగ్ అతన్ని వెక్కిరించింది "నేను మోసం చేసాననుకుంటుందేమో అయినా దాందేముంది, అందం అంతా ఉంగరాల జుట్టులోనే వుందా! ఈ ఒక్క లోపం తప్ప నేను అందాల రాముడ్ని కాదూ" అనుకున్నాడు మూర్తి గుబులుగా.